సాక్షి సూర్యాపేట

శుక్రవారం, 16, ఆగస్టు, 2024

'వరలక్ష్మి' సెల్ఫీలకు ఆహ్వానం

నేడు శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం జరుపుకునే మహిళలూ.. మీ ఫొటోలను 'సాక్షి' పత్రికలో చూసుకోవాలనుకుంటున్నారా.. ఎందుకు ఆలస్యం.. మీరు పూజలో కూర్చున్న ఫొటో సెల్ఫీ తీసి ఈ కింద నంబర్‌కు వాట్సప్ చేయండి. శనివారం సంచికలో ప్రచురిస్తాం. సెల్ఫీ ఫొటోతో పాటు మీ పేరు, చిరునామా కూడా పంపాలి.

89789 63674





ఇలా రండి.. విహరించండి

- సాగర్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల చర్యలు
- రూట్‌మ్యాప్ విడుదల

- 10లో

న్యూస్‌రీల్

స్వాతంత్య్ర స్ఫూర్తిని తెలియజేయాలి



జెండా ఆవిష్కరించిన అనంతరం సెల్యూట్ చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్ : స్వాతంత్య్ర స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ కోరారు. స్వాతంత్య్రదినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్పీ ఆవిష్కరించి మాట్లాడారు. స్వతంత్ర్యసమరయోధుల త్యాగాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీలు మట్టయ్య, శ్రీనివాసరావు, రవి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, ఆర్‌ఐ నారాయణరాజు, ఆర్‌ఐ నర్సింహ, ఎస్‌బీ, డీసీఆర్‌బీ, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా యాకూబ్‌పాష



కమిషనర్‌ను సన్మానించిన చైర్‌పర్సన్ తదితరులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా యాకూబ్‌పాష నియమితులయ్యారు. ఇప్పటి వరకు హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి దీర్ఘకాలిక సెలువు పెట్టారు. దీంతో నేరేడుచర్ల మేనేజర్‌గా ఇటీవల బదిలీ అయిన యాకూబ్ పాషకు మున్సిపల్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పురపాలక శాఖ సంచాలకుడు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మట్టపల్లి క్షేత్రంలో నిత్యకల్యాణం




తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్య హోమం, శ్రీస్వామి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేశారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. విష్వక్సేనారాధన, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, మధు ఫర్కపూజ, మాంగళ్యధారణ, తలంబ్రాలతో కల్యాణతంతు పూర్తిగావించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాడ వీదుల్లో ఊరేగించారు. ఆలయ ప్రవేశానంతరం నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్‌లో తలకిందులుగా జాతీయజెండా!

- సరిచేసి ఎగురవేసిన కలెక్టర్



జెండాను సరిచేస్తున్న కలెక్టర్

భానుపురి(సూర్యాపేట) : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే, జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు చేసిన సిబ్బంది.. జాతీయ జెండాను తలకిందులుగా కట్టారు. జెండాను ఆవిష్కరించగానే తలకిందులుగా కనిపించంతో వెంటనే గుర్తించిన కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్.. జెండాను కిందకు దించి సరిచేసి ఎగురవేశారు.

సమగ్రాభివృద్ధే ధ్యేయం



జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయం. జిల్లాను రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అగ్రగామిగా నిలుపుతాం. అవినీతి రహిత పాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలన్న ధ్యేయంతో ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం.

- మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన





స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం సెల్యూట్ చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

- ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాలి
- రూ.2లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం
- రూ.519.77 కోట్లతో ఎత్తిపోతల పథకాల ఏర్పాటు
- మహాలక్ష్మి పథకం కింద 1,29,36,000 మంది మహిళలకు ఉచిత రవాణా
- స్వాతంత్య్ర దినోత్సవంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉత్తమ్

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో గురువారం స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌లతో కలిసి మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,29,36,000 మంది మహిళలు ఉచిత రవాణా సదుపాయాన్ని పొందారు. దీంతో రూ.66.86కోట్ల లబ్ధి చేకూరింది. ఆరోగ్యశ్రీ పథకింద ఇచ్చే సాయం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. దీనిద్వారా 19,096 మంది పేదలు వైద్య సేవలు పొందారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేశాం. మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. తద్వారా జిల్లాలో 1,08,000 మంది లబ్ధి పొందారు. ఇప్పటివరకు 2.37లక్షల గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి రూ.7 కోట్ల సబ్సిడీ అందించాం.

రూ.418కోట్లతో సాగర్ ఎడమ కాల్వ ఆధునీకరణ

నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా జిల్లాలో రూ.519.77 కోట్లతో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేశాం. రూ.418 కోట్లతో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆధునీకరణ, రూ.144 కోట్లతో మూసీ కాల్వల ఆధునీకరణ చేపట్టాం. రూ.244.45 కోట్లతో 20 చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాం. వీటిలో 19 పూర్తయ్యాయి. జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం కింద రూ.40 కోట్లతో 210 ఎకరాల భూమి సేకరించాం. ధరణిలో 56,266 దరఖాస్తులు రాగా వీటిలో 94 శాతం పరిష్కరించాం. ఆగస్టు 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేశాం.

ఉపాధిహామీ పథకం కింద 2,62,000 మందికి జాబ్‌కార్డులు

ఉపాధి హామీ పథకం ద్వారా 2,62,000 మందికి జాబ్ కార్డులు ఇచ్చి 49,12,000 పని దినాలు కల్పించాం. దీనికోసం రూ.107.38 కోట్లు చెల్లించాం. జిల్లా పోలీసులు ప్రజలకు మెరుగైన భద్రత, రక్షణ కల్పిస్తున్నారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలి. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలకు అవగాహన కల్పించాలి. స్వాతంత్య్ర సమరయోధులైన సూర్యాపేటవాసి అంజయ్య, గరిడేపల్లికి చెందిన పుల్లారెడ్డి, సూర్యాపేటవాసి జానకి రాములును సన్మానించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. స్వయం సహాయక సంఘాలకు రూ.52.44 కోట్లు, మెప్మా కింద రూ.35.36 కోట్ల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణు మాధవ్‌రావు, జెడ్పీ సీఈఓ అప్పారావు, డీపీఓ యాదగిరి, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలా వ్యవసాయం

రుణమాఫీతో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో జిల్లాలో 1.70 లక్షల మంది ప్రయోజనం పొందారు. దీనిద్వారా రూ.23.52 కోట్ల సబ్సిడీ అందించాం. 2023 – 24 యాసంగిలో 294 కొనుగోలు కేంద్రాల ద్వారా 2,40,578 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 43,125 మంది రైతుల నుంచి రూ.530 కోట్లు వెచ్చించి కొనుగోలు చేశాం.

ఉత్తమ సేవలకు గుర్తింపు - వివరాలు 8లో



స్వాతంత్య్ర వేడుకల్లో విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే సామేల్
- తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రారంభం



తిరుమలగిరిలో విద్యార్థుల నుంచి ప్రవేశ దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి (తుంగతుర్తి): రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆయన ప్రారంభించారు. విద్యార్థుల నుంచి కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. తిరుమలగిరిలో మినీ స్టేడియం, 30 పడకల ఆసుపత్రి, మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో రుద్రమదేవి చెరువును రిజర్వాయర్‌గా మారుస్తామన్నారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదుప్రోత్సాకం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రాజామోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, తహసీల్దార్ జాన్‌మహ్మద్, ఎంపీడీఓ లాజర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎస్.కొండల్‌రెడ్డి, పేరాల వీరేష్, జమ్మిలాల్, మూల అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, కందుకూరి అంబేద్కర్, రహమాన్‌అలీ పాల్గొన్నారు.

12,757 మందికి రుణమాఫీ

- మూడో విడత రుణమాఫీ చేసిన ప్రభుత్వం
- నేడు రైతుల అకౌంట్లలో డబ్బులు జమ

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లాలో మూడో విడత రుణమాఫీ లబ్ధిదారుల లెక్క తేలింది. రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న 12,757 మంది రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన బహిరంగ సభలో మూడో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఈ నిధులు శుక్రవారం రైతుల అకౌంట్లలో జమ కానున్నాయి. అయితే జిల్లాలో రూ.2లక్షల రుణమాఫీ పొందిన రైతుల జాబితా ఇంకా విడుదల కాలేదు. రుణమాఫీ ప్రక్రియను జూలై 18 వ తేదీన ప్రారంభించగా మొదటి దశలో రూ.లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తే జిల్లాలో 56,217 మంది రైతులకు రూ. 282.78 కోట్లు, రెండో విడత 26,376 మంది రైతులకు రూ. 250.07 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. మొదటి, రెండు విడతలతో పోలిస్తే మూడో విడతలో లబ్ధిదారుల సంఖ్య భారీగా తగ్గింది. కేవలం 12,757 మంది రైతులకు రూ.213.24 కోట్లు మాఫీ అయ్యాయి. మొత్తంగా మూడు విడతల్లో కలిపి 95,350 మంది రైతులు రుణమాఫీ పొందారు. వీరికి 746.09 కోట్ల నిధులు బ్యాంకుల్లో మాఫీ అయ్యాయి.

సీజనల్‌పై అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ టౌన్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌నాయక్ ఆదేశించారు. గురువారం ఆయన నల్లగొండ జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారులతో సమావేశమై సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బాధిత గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలన్నారు.ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. సమీక్షలో నల్లగొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి పాల్గొన్నారు.



నల్లగొండలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్

'సీఎం బ్రేక్ ఫాస్ట్' అందని ద్రాక్షేనా !

- గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికో పాఠశాలలో అమలు
- ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచినా.. అమలుపై స్పష్టత కరువు
- 52వేల మంది విద్యార్థులకు తప్పని ఎదురుచూపులు



జెడ్పీ బాలుర పాఠశాలలో టిఫిన్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

సూర్యాపేట టౌన్ : ఉదయం పూట ఖాళీ కడుపుతో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే నిరుపేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2023 అక్టోబర్ నెలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ (అల్పాహార పథకం) ప్రారంభించింది. తర్వాత అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారింది. ఎన్నికల అనంతరం కూడా ఈ ఏడాది జనవరి వరకు ఈ పథకం అమలు చేశారు. అయితే ఈ పథకానికి సంబంధించి నిధులు రాకపోవడంతో పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ నిలిపివేశారు. అల్పాహార పథకం అమలుపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు. దీంతో విద్యార్థులకు అల్పాహారం అందని ద్రాక్షగానే మిగిలింది. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు దాటింది. అయినా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అమలుపై స్పష్టత లేకపోవడంతో కొనసాగిస్తారా.. నిలిపివేస్తారా అనే సందేహం విద్యార్థుల్లో నెలకొంది. ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో కూడా ఈ పథకం అమలు కావడం లేదు. దీంతో విద్యార్థులు ఉదయం పూట ఖాళీ కడుపుతోనే పాఠశాలల్లో ఉంటున్నారు.

జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు..

సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 950 ఉన్నాయి. ఇందులో 52 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గతేడాది దసరాకు ముందు జిల్లాలో నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసి సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాల, తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి ఎంపీపీఎస్, కోదాడలోని అంబేద్కర్‌నగర్ కాలనీ ఎంపీపీఎస్, హుజూర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అప్పటి ఎమ్మెల్యేలు 2023 అక్టోబర్ 6వ తేదీన ప్రారంభించారు. ఆయా పాఠశాలల్లో మాత్రమే ఈ పథకాన్ని జనవరి వరకు కొనసాగించారు. ఆ తర్వాత బిల్లులు రాని కారణంగా నిలిపివేశారు. దీంతో అప్పటి నుంచి విద్యార్థులు ఉదయం పూట ఖాళీ కడుపుతో పాఠాలు వినాల్సి వస్తోంది. విద్యార్థులకు ప్రస్తుతం ఉదయం రాగి జావ, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు.


విద్యార్థుల హాజరు శాతం పెంచడం కోసం..

విద్యార్థుల్లో పోషకాహార లోపం నివారణతో పాటు హాజరు శాతం పెంచడం కోసం గత ప్రభుత్వం అల్పాహార పథకం ప్రారంభించింది. ఇందుకు ఒక్కో విద్యార్థికి రూ.10.50 చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు 45 నిమిషాల ముందుగా అల్పాహారం అందించాల్సి ఉంటుంది.

మెనూ ఇలా..

సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారం టిఫిన్ అందించేవారు. సోమవారం ఇడ్లీ సాంబారు, లేదా గోధుమ రవ్వ ఉప్మా, మంగళవారం పూరి ఆలు కుర్మా, లేదా టమాట బాత్, సాంబార్, బుధవారం ఉప్మా లేదా బియ్యం రవ్వ కిచిడీ, చట్నీ, గురువారం చిరుధాన్యాల ఇడ్లీ, సాంబారు లేదా పొంగల్, శుక్రవారం ఉగ్గని, అటుకులు, శనివారం పొంగల్ లేదా కూరగాయల పలావ్, లేదా పెరుగు చట్నీ, ఆలు కుర్మా అందించాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఆదేశాలు రాలేదు



పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పెట్టేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే వెంటనే అన్ని పాఠశాలల్లో ప్రారంభిస్తాం. గత ఏడాది నియోజకవర్గానికి ఒక పాఠశాలలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ప్రస్తుతం ఆ పాఠశాలల్లో కూడా నిలిపివేశాం.

– అశోక్, డీఈఓ

ఐదుగురికి రాష్ట్రస్థాయి పోలీస్ సేవా పతకాలు

సూర్యాపేటటౌన్ : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ఐదుగురికి రాష్ట్రస్థాయి పోలీస్ సేవా పతకాలను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ గురువారం ప్రదానం చేశారు. ఏఆర్ ఎస్‌ఐ ఎస్.వెంకన్న ఉత్తమ సేవాపతకం , హెడ్ కానిస్టేబుళ్లు ఆంగోతు యాదగిరి, బి.శ్రీనివాసరావు, జి.చంద్రశేఖర్‌రెడ్డి, జి.సత్యనారాయణ సేవా పతకాలు అందుకున్నారు.

హామీలను నెరవేర్చాలి

భానుపురి (సూర్యాపేట) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. హామీల అమలు చేయాలని కోరుతూ ఈనెల 22న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం సూర్యాపేట పట్టణంలో ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. ముఖ్యంగా పేదలకు రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాలు ఉన్నవారు నిర్మించుకోవడానికి రూ.10 లక్షలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం వెనుకబడిందన్నారు. ఈ కార్యక్రమంలో కారింగుల వెంకన్న, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, గొడ్డలి నర్సయ్య, సయ్యద్, పిడమర్తి లింగయ్య, వీరబాబు, రాంజీ, సూరం రేణుక, వాజిద్, పద్మ, రాములు, జయమ్మ, రాజేష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండలో...


నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్య్ర వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు


స్వాతంత్రోద్యమ నాయకుల వేషధారణలో విద్యార్థులు


మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు


నల్లగొండలోని డీసీసీబీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

సూర్యాపేటలో...


స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్




పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


వడ్డీ లేని రుణాల చెక్ అందజేస్తున్న మంత్రి ఉత్తమ్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

భువనగిరిలో...


స్వాతంత్య్ర సమరయోధుడిని సత్కరిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పక్కన కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డీసీపీ రాజేశ్‌చంద్ర


భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


స్టాళ్లను పరిశీలిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఏర్పాటు చేసిన శకటంపై విద్యార్థులు

17, 18 తేదీల్లో నల్లగొండలో అగ్రి షో

- ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు


అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌కు ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

నల్లగొండ అగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో ఈ నెల 17, 18 తేదీల్లో అతిపెద్ద అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని రైతుబడి యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు రాజేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ ఎగ్జిబిషన ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. దేశ, విదేశీ సాంకేతికతతో పనిచేసే అనేక రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు ఈ ప్రదర్శనలో చూడవచ్చన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు తయారుచేసే కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయన్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు సమీప జిల్లాల రైతులు ఈ ఎగ్జిబిషన్‌కు హాజరై సరికొత్త సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే వేలాదిమంది రైతులకు విజిటింగ్ పాసులు పంపిణీ చేశామని, పాసులు లేకున్నా ఎగ్జిబిషన్‌కు హాజరుకావచ్చని ఆయన తెలిపారు.

బైక్ దొంగ అరెస్ట్

సూర్యాపేటటౌన్: బైక్‌లు చోరీ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ వివరాలు వెల్లడించారు. చౌటుప్పల్ గ్రామానికి చెందిన మండల కిరణ్‌కుమార్ ఆర్థిక ఇబ్బందులతో గత కొన్ని రోజులుగా సూర్యాపేట పట్టణంతో పాటు కోదాడ, మిర్యాలగూడ, ఖమ్మం పట్టణాల్లో పార్కింగ్ చేసిన బైక్‌లు చోరీ చేస్తున్నాడు. సూర్యాపేట పట్టణ ఎస్ఐ ఎం. లింగయ్య ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కిరణ్‌కుమార్ బైక్‌పై పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అతడిని పట్టుకున్నారు. విచారణలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఎనిమిది బైక్‌లు దొంగలించినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. నిందితుడి నుంచి బైక్‌లను స్వాధీనం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

హుజూర్‌నగర్‌రూరల్: పేకాట ఆడుతున్న ఆరుగురిని గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన పాదిల గోపాలకృష్ణ ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచరం అందడంతో పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి ఆరుగురిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో పాదిల గోపాలకృష్ణ, గుండ్లపల్లి నాగరాజు, పాదిల వెంకటనారాయణ, తెప్పని మట్టపల్లి, నాయిని శ్రీనివాస్, పాదిల భిక్షం ఉన్నారు. వారి నుంచి రూ.2,130 నగదు, 4 సెల్‌ఫోన్లు, ఒక బైక్ స్వాధనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఆయా శాఖల అధికారులకు గుర్తింపు లభించింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అధికారులకు అవార్డులు అందజేశారు.


అదనపు కలెక్టర్ బీఎస్ లతకు అవార్డు అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్


శ్రీధర్‌రెడ్డి, డీఏఓ, సూర్యాపేట
లత, డీఎస్‌సీడీఓ, సూర్యాపేట
శ్రీనివాస్‌రెడ్డి, ఏడీ (ఎస్‌ఎండ్‌ఎల్‌ఆర్), సూర్యాపేట
పద్మ, డీసీఓ, సూర్యాపేట
కిషన్, సీపీఓ, సూర్యాపేట
పాల్‌రాజ్, ఎస్ ట్రాన్స్‌కో, సూర్యాపేట
వెంకటేశ్వర్లు, డీసీహెచ్‌ఎస్, సూర్యాపేట
రేణుక, పీడీ మెప్మా, సూర్యాపేట
బాపూజీ, ఎల్‌డీఎం, సూర్యాపేట
వెంకటయ్య, ఈఈ పంచాయతీరాజ్, కోదాడ
శిరీష్, డిప్యూటీ సీఈఓ, జిల్లా ప్రజా పరిషత్, సూర్యాపేట
రమేష్ కుమార్, డీపీఆర్‌ఓ, సూర్యాపేట


ఎం.నాగేశ్వర్‌రావు, అడిషనల్ ఎస్పీ
వేణుమాధవరావు, ఆర్డీఓ, సూర్యాపేట
శ్రీనివాసులు, ఆర్డీఓ, హుజూర్‌నగర్
అప్పారావు, సీఈఓ, జిల్లా పరిషత్ సూర్యాపేట
శ్రీకాంత్ భట్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్
అరుణాకర్‌రెడ్డి, ఈఈ మిషన్ భగీరథ, సూర్యాపేట
మోహన్‌బాబు, సివిల్ సప్లయ్, సూర్యాపేట
లక్ష్మానాయక్, ఎక్సైజ్ ఆఫీసర్, సూర్యాపేట


మల్లేష్, డీఐఈఓ, సూర్యాపేట
సుదర్శన్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూర్యాపేట
శ్రీనివాసరాజు, సూపరింటెండెంట్ సీ సెక్షన్, సూర్యాపేట
శ్రీలత, సూపరింటెండెంట్ జీ సెక్షన్, సూర్యాపేట
అయాజుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ (రెవెన్యూ), సూర్యాపేట
శ్రవణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ (రెవెన్యూ), సూర్యాపేట
వినయ్ అడిషనల్ కలెక్టర్ సీసీ
ఎండీ షఫీ, సీనియర్ అసిస్టెంట్ (రెవెన్యూ)
జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ (రెవెన్యూ)
రంజిత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్, పెన్‌పహాడ్
రషీద్, సీనియర్ అసిస్టెంట్, సూర్యాపేట
సుష్మ, జూనియర్ అసిస్టెంట్, సూర్యాపేట
శ్రీధర్, ఆర్‌ఐ, సూర్యాపేట
గోపి, కలెక్టర్ గన్‌మెన్
నర్సింహారావు, ఆఫీస్ సబార్డినేట్, సూర్యాపేట
మంగ, తహసీల్దార్, మఠంపల్లి
రజనీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ఆర్డీఓ ఆఫీస్
మోహినుద్దీన్, ఆఫీస్ సబార్డినేట్, సూర్యాపేట
జాన్‌ఖాన్, జూనియర్ అసిస్టెంట్ తహసీల్దార్ కార్యాలయం, గరిడేపల్లి
సురేందర్‌రెడ్డి, సీఐ సూర్యాపేట రూరల్
నవీన్‌కుమార్, అనంతగిరి ఎస్‌ఐ
కుశలవ, సూర్యాపేట టుటౌన్ ఎస్‌ఐ
శీనయ్య, ఏఆర్ ఎస్‌ఐ, సూర్యాపేట
సైదులు, హెడ్ కానిస్టేబుల్ వన్ టౌన్, సూర్యాపేట
వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సీసీఎస్
సాయిరామ్, ట్రాఫిక్ ఎస్‌ఐ, సూర్యాపేట
యాదగిరి, హెడ్ కానిస్టేబుల్, పెన్‌పహాడ్
సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచ్
శ్రీనివాస్‌రావు, హెడ్‌కానిస్టేబుల్, కోదాడ రూరల్
చంద్రశేఖర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ స్పెషల్ బ్రాంచ్
వెంకన్న ఏఆర్ ఎస్‌ఐ, సూర్యాపేట
జనార్దన్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ ఏఆర్
శంకర్, ఏఎస్‌ఐ సూర్యాపేట టు టౌన్
బజార్, పోలీస్ కానిస్టేబుల్, సూర్యాపేట
సైదాబీ, డబ్ల్యూ ఏఎస్‌ఐ, భరోసా సెంటర్, సూర్యాపేట
రమేష్, పోలీస్ ఇంటెలిజెన్స్, సూర్యాపేట
వెన్నెల, ఎస్‌ఐ, హుజూర్‌నగర్
సైదమ్మ, ఎంపీడబ్ల్యూ, పంచాయతీరాజ్
ఆశాకుమారి, ఏఎంఓ, ఆత్మకూర్(ఎస్)
నవీన్, సీనియర్ అసిస్టెంట్, సూర్యాపేట
నాగిని, నేరేడుచర్ల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్
నజియాతబుసం, పీఓ డీఎంహెచ్‌ఓ, సూర్యాపేట
నర్సింహ, సీహెచ్‌ఓ, గరిడేపల్లి
నిర్మల, ఆశ కార్యకర్త, ఆత్మకూర్(ఎస్)
పాండునాయక్, డీఈ సూపరింటెండెంట్, సూర్యాపేట

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్యాయత్నం

- భార్య కాపురానికి రావడం లేదంటూ సెల్ఫీ వీడియోలో ఆవేదన

చివ్వెంల(సూర్యాపేట): భార్య కాపురానికి రావడం లేదంటూ మనస్తాపానికి గురైన యువకుడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఐలాపురం ఆవాస గ్రామం గుర్రతండాలో గురువారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రతండాకు చెందిన ధరావతు విజయ్ గతేడాది అదే తండాకు చెందిన బానోతు నిఖితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. నిఖిత ప్రస్తుతం తొమ్మిది నెలల గర్భవతి. కొద్దిరోజుల క్రితం నిఖితను ఆమె తల్లితండ్రులు పుట్టింటికి తీసుకెళ్లారు. ఇటీవల తన భార్యను తీసుకురావడానికి అత్తగారింటికి వెళ్లిన విజయ్‌ను రూ.50లక్షలు తన భార్య పేరిట డిపాజిట్ చేయాలని లేదా ఇల్లు, భూమి భార్య పేరు మీద రాయాలని అత్తంటి వారు డిమాండ్ చేస్తూ అతడిని కొట్టారు. తిరిగి అతడిపైనే కేసు పెట్టారు. దీంతో మనస్తాపానికి గురైన విజయ్ తన భార్య తన వద్దకు రాకుండా అడ్డుపడుతున్న మామ బానోతు బాలాజీ, అత్త గీత, వారి పెద్ద కుమార్తె నందు, తన భార్య మేనమామలు ఘున్నా, వినోద్, బుడ్డి, లచ్చుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశాడు. కుటుంబ సభ్యులు గమనించి తండా శివారులో ఉన్న వ్యవసాయ భూముల్లో అతడి కోసం వెతకగా.. ఆచూకీ లభించడంతో వెంటనే సూర్యాపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా.. ఈ ఘటనపై తమకు సమాచారం అందిందని, యువకుడు ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అతడు కోలుకోగానే డాక్టర్ అనుమతి తీసుకుని పూర్తి సేకరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.


సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగుతున్న విజయ్